పర్యాటక కేంద్రంగా పాండవుల గుట్టలు

- చారిత్రక సంపదను కాపాడుకోవాలి
- 20న మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ రాక..
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్

03

www.aksharadarbar.com
శుక్రవారం 16, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :165 | పేజీలు : 05 | వెల : 05

24న రాష్ట్రానికి సోనియా, రాహుల్

- రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న అగ్రనేతలు
- అదే రోజు వరంగల్‌లో కాంగ్రెస్ రైతు కృతజ్ఞత సభకు హాజరు

04

కేటీఆర్‌కు మహిళా కమిషన్ షాక్



- ఈనెల 24న హాజరు కావాలంటూ నోటీసు
- ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై అనుచిత వ్యాఖ్యలు
- సుమోటోగా తీసుకున్న కమిషన్..!

04

ఆ తేదీలోగా రిజిస్టరైన లేఅవుట్లకే ఎల్ఆర్ఎస్!

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- 2020 ఆగస్ట్ 26కు ముందు రిజిస్టర్ చేసిన లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వులు
- 2020 అక్టోబర్ 15 వరకు స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణలోకి తీసుకుంటామని వెల్లడి

04

యూత్ ఫైట్!

రాజకీయ వారసులొస్తున్నారు

ఉత్కంఠ రేపుతున్న యువజన కాంగ్రెస్ ఎలక్షన్

02

తెలంగాణలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. కాంగ్రెస్ పార్టీలో సంస్థాగతంగా ఎన్నో విభాగాలున్నా.. యూత్ కాంగ్రెస్ అత్యంత ప్రత్యేకం. అన్ని విభాగాలకు అధ్యక్షులను నామినేట్ చేసే కాంగ్రెస్.. యువజన విభాగానికి మాత్రం ప్రత్యేకంగా ఎన్నికల ప్రక్రియ అమలు చేస్తోంది. పార్టీ నిర్మాణంలో పీసీసీ చీఫ్ తర్వాత.. అతి కీలకమైన విభాగం యూత్ కాంగ్రెస్ అని చెబుతుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో.. యూత్ కాంగ్రెస్ ఎన్నికలకు మరింత క్రేజ్ ఏర్పడింది. దీంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తూ ఏకంగా 18 మంది దరఖాస్తు చేసుకోగా, ఫైనల్‌గా 10 మంది పోటీలో నిలిచారు. ఇందులో పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల వారసులు, కుటుంబీకులు ఉండడం ఈ ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల్లోనూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక జరుగుతుండటంతో కోలాహలం నెలకొంది. ఈనెల 14 నుంచి వచ్చే నెల (సెప్టెంబర్) 14 వరకు ఆన్‌లైన్‌లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. సెప్టెంబర్ చివరి వారంలో ఫలితాలు వెలువడనున్నాయి. నెల రోజులపాటు సాగే ఎన్నికల ప్రక్రియలో ఎవరిది పైచేయి అవుతుందనేది వేచిచూడాలి.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- పార్టీ నిర్మాణంలో పీసీసీ చీఫ్ తర్వాత అతి కీలకమైన విభాగం
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఎన్నికలకు మరింత క్రేజ్
- రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పీఠం కోసం పోటాపోటీ..
- గతంలో ఎన్నడూ లేనంత కోలాహలం
- ఈనెల 14 నుంచి వచ్చే నెల 14 వరకు ఆన్ లైన్ లో ఓటింగ్
- సెప్టెంబర్ చివరి వారంలో రిజల్ట్ ..
- బరిలో నిలిచిన ఎమ్మెల్యేల కుమారులు, సీనియర్ నేతల వారసులు

రేసులో అశోకన్న!

నామినేటెడ్ పోస్టుల భర్తీ నేపథ్యంలో తెరపైకి చర్చ

04

- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కీలక నేతలకు చోటు దక్కే అవకాశం
- హైకమాండ్ పరిశీలనలో పీసీసీ అధికార ప్రతినిధి ఐతు పేరు
- గత అసెంబ్లీ ఎన్నికల్లో చేజారిన పరకాల టికెట్
- పార్టీ అభ్యర్థులు పలువురి గెలుపులో కీలకపాత్ర
- అశోక్ అభిమానులు, పార్టీ కేడర్‌లో ఉత్కంఠ

- పరుగులో ఫస్ట్ వచ్చే ముగ్గురికి నగదు పురస్కారాలు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

02

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా 18న 4కే రన్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

యూత్ ఫైట్!

రాజకీయ వారసులొస్తున్నారు

- ఉత్కంఠ రేపుతున్న యువజన కాంగ్రెస్ ఎలక్షన్
- పార్టీ నిర్మాణంలో పీసీసీ చీఫ్ తర్వాత అతి కీలకమైన విభాగం
- రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఎన్నికలకు మరింత క్రేజ్
- రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పీఠం కోసం పోటాపోటీ..
- గతంలో ఎన్నడూ లేనంత కోలాహలం
- ఈనెల 14 నుంచి వచ్చే నెల 14 వరకు ఆన్‌లైన్‌లో ఓటింగ్
- సెప్టెంబర్ చివరి వారంలో రిజల్ట్..
- బరిలో నిలిచిన ఎమ్మెల్యేల కుమారులు, సీనియర్ నేతల వారసులు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణలో యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. కాంగ్రెస్ పార్టీలో సంస్థాగతంగా ఎన్నో విభాగాలున్నా.. యూత్ కాంగ్రెస్ అత్యంత ప్రత్యేకం. అన్ని విభాగాలకు అధ్యక్షులను నామినేట్ చేసే కాంగ్రెస్.. యువజన విభాగానికి మాత్రం ప్రత్యేకంగా ఎన్నికల ప్రక్రియ అమలు చేస్తోంది. పార్టీ నిర్మాణంలో పీసీసీ చీఫ్ తర్వాత.. అతి కీలకమైన విభాగం యూత్ కాంగ్రెస్ అని చెబుతుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో.. యూత్ కాంగ్రెస్ ఎన్నికలకు మరింత క్రేజ్ ఏర్పడింది. దీంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తూ ఏకంగా 18 మంది దరఖాస్తు చేసుకోగా, ఫైనల్‌గా 10 మంది పోటీలో నిలిచారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబానికి చెందిన పొన్నం తరుణ్ గౌడ్, సిద్ధిపేట డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కూతురు ఆంక్షారెడ్డి, ఎల్బీనగర్ నేత జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుమారుడు జక్కిడి శివచరణ్ రెడ్డి తీవ్రంగా పోటీపడుతున్నారని చెబుతున్నారు. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల్లోనూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక జరుగుతుండటంతో కోలాహలం నెలకొంది. ఈనెల 14 నుంచి వచ్చే నెల (సెప్టెంబర్) 14 వరకు ఆన్‌లైన్‌లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. సెప్టెంబర్ చివరి వారంలో ఫలితాలు వెలువడనున్నాయి. నెల రోజులపాటు సాగే ఎన్నికల ప్రక్రియలో ఎవరిది పైచేయి అవుతుందనేది వేచిచూడాలి.

- వ్యూహ ప్రతివ్యూహాలు..

వ్యూహ ప్రతివ్యూహాలతో కాంగ్రెస్ అంతర్గత రాజకీయం ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. ఇక పార్టీ సంస్థాగత ఎన్నికల అంటే ఆ హడావుడి... కోలాహలం ఇంకా సెపరేట్. ప్రస్తుతం జరుగుతున్న యూత్

కాంగ్రెస్ ఎన్నికల్లోనూ ఎన్నో డిఫరెంట్ షేడ్స్ కనిపిస్తున్నాయి. కొందరు ఎమ్మెల్యేల తనయులు సైతం యూత్ ఎన్నికల్లో తలపడుతున్నారు. మరికొందరు కాంగ్రెస్ సీనియర్ నేతల వారసులు కూడా బరిలో దిగడంతో యూత్ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడితోపాటు జనరల్ సెక్రటరీకి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజవకర్గ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడిని ఎన్నుకోనున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే కొనసాగనుంది.

- ఉమ్మడి జిల్లాలో..

ఉమ్ డి వరంగల్ జిల్లాలోని హన్మకొండ, వరంగల్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబా బాద్ ఆరు జిల్లాల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. అత్యధికంగా హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 17 మంది రేసులో ఉన్నారు. వీరిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుమారుడు కేఆర్ దిలీప్‌రాజ్, వర్దన్నపేట నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నేత నమిండ్ల శ్రీనివాస్ తనయుడు నమిండ్ల మనోజ్ తదితరులు ఉన్నారు. ఇక ఇదే జిల్లా నుంచి జనరల్ సెక్రటరీ పోస్టు కోసం ఏకంగా 36 మంది పోటీ పడుతున్నారు. వరంగల్ జిల్లాలో అధ్యక్ష పదవి కోసం 13 మంది, జనరల్ సెక్రటరీ కోసం 7, మహబూబాబాద్ జిల్లాలో అధ్యక్ష పీఠం కోసం 10, జనరల్ సెక్రటరీ కోసం 12, భూపాలపల్లి జిల్లాలో అధ్యక్ష పీఠం కోసం 6, జనరల్ సెక్రటరీ కోసం 5, ములుగు జిల్లాలో అధ్యక్షుడి కోసం 5, జనరల్ సెక్రటరీ కోసం 5, జనగామలో అధ్యక్ష పదవి కోసం 14, జనరల్ సెక్రటరీ కోసం 22 మంది పోటీ పడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాలతోపాటు అన్ని మండలాల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం వందల సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుండటం విశేషం.

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

అందుబాటులో లేని వైద్యులు

- ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏసీ ఆదేశాలు
- బచ్చన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, జనగామ: వైద్యులు పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఆయన బచ్చన్నపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సంబంధిత వైద్య అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్లు మానస, సృజన, ప్రసన్న కృష్ణలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బచ్చన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్స్ పర్యవేక్షకులు శ్రీనివాస్ ను ఆదేశించారు. అనంతరం మండలంలోని నారాయణపూర్ ను సందర్శించి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రోగిని పరామర్శించారు. అధైర్యపడరాదని తప్పనిసరిగా వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫీవర్ సర్వేపై వివరాలు అడిగి తెలుసుకుంటూ వైద్యం కొరకు ప్రైవేట్ హాస్పటల్స్ కు వెళ్లిన వారి పాజిటివ్ రోగుల వివరాలను తెప్పించుకుని పిహెచ్సీకి, సబ్ సెంటర్లకు కానీ అందజేయాలన్నారు. ఇదే మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పాఠశాల గదిలో ఫ్యాన్లను పరిశీలిస్తూ రెండు ఫ్యాన్లు ఉండడంతో అదనంగా మరో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, డిజిసిఓ గౌసియా బేగం, మండల నోడల్ అధికారి వెంకటరెడ్డి, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

హరీష్ రావు రాజీనామా చేయాలి

కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీతో సహా అన్ని హామీలు నెరవేర్చినందున నైతికత, రాజకీయ విలువలు ఉంటే హరీష్ రావు రాజీనామా చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు15 లోపు చేస్తామని చెప్పిన మాటలు నిరూపించుకున్నారని, రైతన్న ప్రభుత్వం అంటే కాంగ్రెస్ అని, రైతుల జీవితంలో ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఈరోజు రేవంత్ రెడ్డి వెలుగులు నింపారని కొనియాడారు. హరీష్ రావు రాజీనామా చేస్తానని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. రాజీనామా చేయకపోతే రైతులే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

18న 4కే రన్

- మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ..
- ఫస్ట్ వచ్చే ముగ్గురికి నగదు పురస్కారాలు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఆదివారం జరిగే 4కే పరుగులో యువత, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ పరుగుకు సంబంధించి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్దదైన వరంగల్ నగరంలో ప్రారిశ్రామిక అభివృద్ధితో పాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఏర్పాటు, వరంగల్ ట్రై సిటీ ఎడ్యూకేషన్ హబ్‌గా మారడంతో ఈ నగరంలో పాఠశాలల చదువు మొదలుకొని వైద్య, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కోసం యువత వారి సొంత ఊర్లను వదిలి వై సిటీకి చేరుకుంటున్నారు. ఈ యువత, విద్యార్థులు కొంత మంది వ్యక్తుల స్వార్థం వల్ల మత్తు పదార్థాలకు బానిసలు మారుతున్నారు. దీంతో మత్తు పదార్థాల నిర్మూలించి మత్తు పదార్థాల రహిత వరంగల్ కమిషనరేట్‌గా గుర్తింపు తీసుకరావడంతో పాటు యువతను మత్తు పదార్థాలకు దూరం చేసి, వారిలో భవిష్యత్తు చిరుగించడం కోసం మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో ఈ నెల 18న ఉదయం 7గంటలకు వరంగల్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి 4కే పరుగు ప్రారంభం అతుందని, మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేసే లక్ష్యంగా చేసే ఈ పరుగులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులు, స్థానిక యువత ఈ 4కే పరుగులో ఉత్సాహంగా పాల్గొని, యువతలో స్పూర్తి నింపాలని సీపీ యువతకు సూచించారు. ఈ పరుగులో ఫస్ట్ వచ్చిన ముగ్గురికి రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు చొప్పున నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని, ఈ పరుగులో జాతీయ స్థాయి క్రీడాకారులతో పాటు, తెలంగాణకు చెందిన ప్రముఖులు, కళాకారులు పాల్గొంటారని అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

చారిత్రక సంపదను కాపాడుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పాండవుల గుట్టలను పరిశీలించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్, రేగొండ: ఎంతో చరిత్ర కలిగిన పాండవుల గుట్టలను కాపాడుకోవాలని, తెలంగాణలోనే నెంబర్ వన్ పర్యాటక కేంద్రంగా పాండవుల గుట్టలను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈనెల 20న మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ పాండవుల గుట్టకు రానున్న నేపథ్యంలో శుక్రవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఉన్న పాండవుల గుట్టలను కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాండవుల గుట్టలను అనుకొని ఉన్న బుగులోని జాతర, మినీ మేడారం మీదుగా తిరుమలగిరి, జగ్గయ్యపేట, గ్రామాలను కలుపుకొని రహదారులను అలాగే జూబ్లీ నగర్, కొత్తపల్లి బి గ్రామాలకు వెళ్లే రహదారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పాండవులు గుట్ట పై నుండి నేరుగా బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరకు వెళ్లేలా రూట్ మ్యాప్ వేసి కొత్త రహదారిని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అధికారులతో కలిసి పాండవుల గుట్టలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రూ.18.99 కోట్లతో వాటర్ ట్యాంకుల నిర్మాణం..

పట్టణవాసుల దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో పట్టణవాసులకు తాగునీటి కష్టాలను తీర్చేందుకు అమృత్ పథకం 2.0 కింద రూ.18.99 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో భూపాలపల్లి పట్టణంలో మూడు చోట్ల నూతన ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణంతోపాటు, పైపులైన్ల నిర్మాణం, ఇతర పనులు చేయనున్నట్లు తెలిపారు.

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులు

దుగ్యాల సేవలు చిరస్మరణీయం

అక్షర దర్బార్, తొర్రూరు : మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు జయంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మహా అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని కొనియాడారు. దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దుగ్యాల ట్రస్ట్ సభ్యులు నల్లపు రాజు, మిట్టకోలన్ లక్ష్మణ్, ఇట్టే సోమిరెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతికి సీఎం బర్త్ డే విషెష్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి శుక్రవారం సీఎం ఫోన్ చేసి విషెష్ తెలిపినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



జడ్జి కుటుంబ సభ్యులకు శేష వస్త్రాలు అందజేస్తున్న అధికారులు

కాళేశ్వరంలో జిల్లా జడ్జి పూజలు

అక్షర దర్బార్, మహాదేవపూర్: భూపాలపల్లి జిల్లా కోర్టు జడ్జీ నారాయణ బాబు కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రాలను అందజేయగా వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు చక్రపాణి, పవన్ కుమార్, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

కాళేశ్వరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : శ్రావణమాసం వరలక్ష్మీ శుక్రవారంని పురస్కరించుకొని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలోని మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ప్రధాన పూజారి త్రిపురారి కృష్ణమూర్తి, వేద పండితుల ఆధ్వర్యంలో వ్రతాలను ఆచరింపజేశారు. మహిళ భక్తులకు ఆలయ అధికారులు ఉచితంగా పూజా సామాగ్రిని అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేశారు.

కృష్ణా మందిర్ లో..

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి కృష్ణ కాలనీలో శ్రీ సద్గురు రాధాకృష్ణ గీతా మందిర్ లో టీటీడీ, ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. పురోహితులు వంగల నరహరి శర్మ మహిళల చేత వ్రతం చేయించారు. కార్యక్రమంలో స్వామీజీ రాఘవేంద్ర రాజు, ధర్మ ప్రచార పరిషత్ భూపాలపల్లి సభ్యులు గూడూరు నరేందర్ రెడ్డి, పల్లేర్ల లలిత, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ లైన్ ఇన్ స్పెక్టర్ గా అజాంపాషా

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యుత్ శాఖలో లైన్ ఇన్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అజాం పాషా ఉత్తమ అవార్డు అందుకున్నారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా శుక్రవారం హనుమకొండ విద్యుత్ కార్యాలయంలో జరిగిన సన్మాన సమావేశంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. నిస్వార్థ సేవలతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. తనకు ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి

- సమస్యలతో వస్తే వెంటనే స్పందించాలి
- మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రతి అధికారి ప్రజా సంక్షేమం కోసమే పని చేయాలని, సమస్యలతో వస్తే వెంటనే స్పందించాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేదంటే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య ఉండకూడదని, వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదన్నారు. ప్రజలు ఫోన్ చేస్తే తక్షణమే స్పందించాలన్నారు. అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే మాత్రం సహించబోనని గట్టిగా హెచ్చరించారు. నాలుగున్నర సంవత్సరాలు ప్రతి అధికారిని నిత్యం పర్యవేక్షిస్తూనే ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో దామోదర్, ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్, సూపరింటెండెంట్ సత్య ప్రకాష్, కృష్ణ, పవన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

మహిళలపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సెంటర్లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ.. మహిళల పట్ల కేటీఆర్ అవమానకరంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, దస్రు నాయక్, బందారు వెంకన్న, బట్టు శ్రీను, తరాల వీరేష్ యాదవ్, అల్లం గణేష్ పాల్గొన్నారు.

రేసులో అశోకన్న!

- నామినేటెడ్ పోస్టుల భర్తీ నేపథ్యంలో తెరపైకి చర్చ
- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి కీలక నేతలకు చోటు దక్కే అవకాశం
- హైకమాండ్ పరిశీలనలో పీసీసీ అధికార ప్రతినిధి ఐతు పేరు
- గత అసెంబ్లీ ఎన్నికల్లో చేజారిన పరకాల టికెట్
- పార్టీ అభ్యర్థులు పలువురి గెలుపులో కీలకపాత్ర
- అశోక్ అభిమానులు, పార్టీ కేడర్‌లో ఉత్కంఠ

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల్లో తమకు పదవి దక్కుతుందా లేదా అన్న టెన్షన్ నెలకొంది. తొలి విడుతగా రాష్ట్రవ్యాప్తంగా 39 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. అందులో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సీనియర్ నేతలు ఆరు గురికి చోటుదక్కింది. అంతకుముందే మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యకు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. ఇక త్వరలోనే రెండో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీ ఉంటుందన్న వార్తల నేపథ్యంలో జిల్లా నుంచి ముఖ్య నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇందులో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల అశోక్‌కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టు దక్కే అవకాశం ఉందని పార్టీలో చర్చ జరుగుతోంది.

- భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ....

విప్లవోద్యంలో 25 ఏళ్ళు పనిచేసిన గాజర్ల అశోక్ అలియాస్ ఐతు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ తరుణంలోనే పరకాల నుంచి బలమైన బీసీ అభ్యర్థిగా మావోయిస్టు పార్టీ చర్చల ప్రతినిధి గణేష్ స్వయాన సోదరుడు అయిన గాజర్ల అశోక్ (ఐతు) పేరును పీసీసీ నుండి ఏఐసీసీ పరిశీలించింది. గాజర్ల అశోక్‌ను పార్టీలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కూడా అశోక్‌కు టికెట్ ఇస్తే ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ప్రభావం ఉంటుందని, కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని రేవంత్ దృష్టికి తీసుకెళ్లారు. పరకాల నుంచి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరారు. ఇదే సమయంలో అనూహ్యంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది.

- పార్టీ గెలుపులో కీలక పాత్ర

రేవూరికి పరకాల టికెట్ కేటాయించిన అధిష్టానం అశోక్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యతను అదిష్టానం అప్పగించింది. భూపాలపల్లి, ములుగు, పరకాలతో వీలైనన్ని ప్రాంతాల్లో తిరగాలని సూచించింది. పార్టీ ఆదేశాల మేరకు అశోక్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అలాగే రాష్ట్రంలో ఏర్పాటయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సేవలను వినియోగించుకునే విధంగా కార్పొరేషన్ లేదా మరేదైనా రాష్ట్ర బాధ్యతలను అప్పగిస్తామని పీసీసీ ప్రతినిధులు, రేవంత్ రెడ్డి సన్నిహితులు అశోక్‌కు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈక్రమంలోనే త్వరలోనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తారన్న వార్తల నేపథ్యంలో ఈసారి అశోక్‌ను పదవి వరిస్తుందా? అన్నది పార్టీలో చర్‌హనీయాంశమైంది. అశోక్‌కు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి అప్పగించాలని ఆయన అభిమానులు, అనుచరులు, పార్టీ కేడర్ నుంచి బలంగా వినిపిస్తోంది. ప్రభుత్వం రాకముందు అక్కున చేర్చుకున్న నాయకులు గెలిచాక ఆయనను గౌరవించే విధానంలో తేడా రాకుండా వ్యవహరిస్తారని కోరుకుంటుంది. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరుల అక్రమాలపై, రాష్ట్రంలో కేసీఆర్ పరిపాలనా విధానాలపై విరుచుకపడిన అశోక్‌ను ఎలాగైనా కట్టడిచేయాలని ఒక దశలో రమణారెడ్డి తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేశారు. అంతేకాదు మరో మాజీ నక్సలైట్‌తో విమర్శలు చేయించి పోలీసు లకు ఆయనపై ఫిర్యాదు చేయించిన వైనం ప్రజలు మరిచిపోలేదని అశోక్ అభిమానులు నెమరు వేసుకుంటున్నారు.

అశోక్ నేపథ్యం..

పీపుల్స్ వార్ నుంచి ఇప్పటి మావోయిస్టు పార్టీకి అంకితమైన కుటుంబంగా గాజర్ల కుటుంబం పేరొందింది. వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల కనకమ్మ, మల్లయ్య దంపతులకు ఐదుగురు సంతానం కాగా.. సారయ్య, రవి, అశోక్ విప్లవపంథాను ఎంచుకుని పీడిత వర్గాల కోసం అడవిబాటపట్టారు. 1994లో గాజర్ల అశోక్ ఉద్యమంలో చేరారు. రెండున్నర దశాబ్దాల ఉద్యమ ప్రస్థానానికి అనారోగ్యం కారణమవడంతో దండకారణ్య స్పెషల్‌జోన్ కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్న గాజర్ల అశోక్ అలియాస్ ఐతు 2016లో వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. కొంతకాలం సాధారణ జీవనం గడిపిన ఆయన కాంగ్రెస్‌లో చేరి అనతికాలంలోనే రాష్ట్రస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.

ఆ తేదీలోగా రిజిస్టర్ అయిన లేఅవుట్లకే ఎల్ఆర్ఎస్!

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- 2020 ఆగస్ట్ 26కు ముందు రిజిస్టర్ చేసిన లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వులు
- 2020 అక్టోబర్ 15 వరకు స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణలోకి తీసుకుంటామని వెల్లడి

అక్షర దర్బార్, హైదరాబాద్: లేఔట్ రిజిస్ట్రేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2020 ఆగస్ట్ 26 కంటే ముందు రిజిస్టర్ చేసిన లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని నియమనిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు 2020లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం రాష్ట్రంలో అక్రమ లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందించింది. 2020 అక్టోబర్ 15వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. 2020లో నియమ నిబంధనలు విడుదలైనప్పటికీ... ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు 4.28 లక్షలకు పైగా దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు 60,213 దరఖాస్తులు ఆమోదం పొందగా, రూ.96.60 కోట్లు వసూలైనట్లు చెప్పారు. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వలేదన్నారు. అన్ని డాక్యుమెంట్లు ఇవ్వని దరఖాస్తుదారులకు ఇప్పటికే ఈ విషయం తెలియజేశామని అన్నారు. వాటిని అప్ లోడ్ చేయలేకపోయామని, అందుకే సకాలంలో ప్రాసెస్ కాలేదన్నారు. పూర్తి డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారికి గడువు ఇచ్చినట్లు చెప్పారు. సేల్ డీడ్, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, లేఔట్ కాపీలను అప్ లోడ్ చేయవచ్చునన్నారు. మొబైల్ నెంబర్, చిరునామా, ఇతర వివరాలతో పాటు ఓటీపీని ఉపయోగించి సవరించుకోవాలని సూచించారు.

24 గంటలు వైద్య సేవలు బంద్

అక్షర దర్బార్, హనుమకొండ: కోల్ కతా పీజీ డాక్టర్ అత్యాచారం, హత్యను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఐఎంఏ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో ఉన్న 410 హాస్పిటల్స్ లో ఈనెల 17న శనివారం ఉదయం 6 గంటల నుంచి 18 వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు వైద్య సేవలు నిలిపివేయనున్నాయని ప్రకటించింది. ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రైవేటు వైద్య కళాశాల వైద్యులు, విద్యార్థులు పాల్గొనున్నట్లు ఐఎంఏ ప్రతినిధులు వెల్లడించారు. అత్యవసర సేవలు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు.

కేటీఆర్ కు మహిళా కమిషన్ షాక్

- ఈనెల 24న హాజరు కావాలంటూ నోటీసు
- ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై అనుచిత వ్యాఖ్యలు
- సుమోటోగా తీసుకున్న కమిషన్

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు మహిళా కమిషన్ షాక్ ఇచ్చింది. బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ వ్యాఖ్యలను సుమోటాగా స్వీకరించిన కమిషన్.. ఆగస్టు 24న కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఇప్పటికే విచారం వ్యక్తం చేసిన కేటీఆర్ సారీ చెప్పినా నోటీసులు పంపించింది మహిళా కమిషన్. బస్సుల్లో మహిళలు ఎల్లిపాయలు ఒలుచడం, కుట్లు, అల్లికలు చేసుకుంటే తప్పేంటన్న మంత్రి సీతక్క వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్ ఇచ్చే క్రమంలో 'బస్సుల్లో ఎల్లిపాయలు ఒలచడం.. కుట్లు, అల్లికలు మేం వద్దనట్లేదని, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు వేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదని, బస్సుల్లో సీట్లు దొరక్క ఓ వైపు జనం తన్నుకుంటున్నారని, ఆర్టీసీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నామని కేటీఆర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

24న రాష్ట్రానికి సోనియా, రాహుల్

- రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న అగ్రనేతలు
- అదే రోజు వరంగల్ లో రైతు కృతజ్ఞత సభకు హాజరు

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఈనెల 24న రాష్ట్రానికి ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ రానున్నారు. తెలంగాణ టూర్‌కు సంబంధించిన శుక్రవారం అధికారిక ప్రకటన వెలువడింది. 24వ తేదీన సచివాలయం ముందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సోనియాగాంధీ ఆవిష్కరించనున్నారు. ఇక అదే రోజు వరంగల్‌లో నిర్వహించనున్న కాంగ్రెస్ రైతు కృతజ్ఞత సభకు సోనియాతోపాటు రాహుల్‌గాంధీ హాజరుకానున్నారని పీసీసీ నేతలు పేర్కొన్నారు.

ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ గా తాళ్లపల్లి దామోదర్ గౌడ్

అక్షర దర్బార్, రేగొండ: తెలంగాణ రాష్ట్ర ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్‌గా తాళ్లపల్లి దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ తనకు పదవీ బాధ్యతలు కల్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, నాయకులకు రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.